



## ప్రతి రోజూ మదర్స్ డేనే

2 లో

-అమ్మ ప్రేమకు ఒక రోజు సరిపోదు
-అమ్మ కోసం కాస్త సమయం కేటాయిద్దాం
-పోస్టులు కాదు... ప్రేమ కావాలి..గిఫ్టులు కాదు.... పలకరింపు కావాలి



ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సోమవారం 11-05-2026 పేజీలు 8



2 లో

## లాడ్జిల్లో పోలీసుల విస్తృత తనిఖీలు



2 లో

# కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు



3 లో

## కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై బండి పూర్తి వివరాలు వెల్లడించాలి

మోదీ సభకు

## కాషాయ దండు



6 లో


# రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దు..

- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..
- తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు
- , స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలి..
- అధికారులతో సమీక్ష. సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు



**కరీంనగర్ బ్యూరో, 10 (విజన్ ఆంధ్ర):**

జిల్లాలో రైతులు విక్రయానికి తీసుకొస్తున్న ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.శనివారం రాత్రి కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి సివిల్ సప్లై అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ పురోగతిపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ క్రమబద్ధంగా, రైతులకు అనుకూలంగా కొనసాగుతోంద న్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో శనివారం రాత్రివేళ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యాన్ని టర్పాలిన్లతో కప్పివేయడం, నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టడం, అవసరమైతే అదనపు రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదేవిధంగా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల్లో ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే సమీపంలోని మిల్లులు లేదా స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం ఆలస్యం కాకుండా వేగంగా తరలింపునకు అవసరమైన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా నిర్లక్ష్యం, జాప్యం లేదా రైతులకు ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం రైతుల పక్షాన పూర్తిస్థాయిలో నిలబడి, వారి కష్టానికి తగిన ఫలితం అందేలా అన్ని చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే శ్రీనివాస్ రెడ్డి హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, సివిల్ సప్లై అధికారులు పలు శాఖల పాల్గొన్నారు




# ప్రతి రోజూ మదర్స్ డేనే

**అమ్మ ప్రేమకు ఒక రోజు సరిపోదు**
**అమ్మ కోసం కాస్త సమయం కేటాయిద్దాం**
**పోస్టులు కాదు... ప్రేమ కావాలి**
**గిఫ్టులు కాదు.... పలకరింపు కావాలి**
**అమ్మను ప్రేమించే ప్రతి రోజు పండుగే**
**అమ్మతో గడిపే క్షణాలే అమూల్యం**

రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

ఈ ప్రపంచంలో దేవుడిని ప్రత్యక్షంగా చూడలేమేమో... కానీ దేవుడి ప్రేమను మాత్రం అమ్మ రూపంలో ప్రతి మనిషి అనుభవిస్తాడు. మన జన్మకు కారణమైన అమ్మ... మన జీవితానికి తొలి గురువు కూడా అమ్మే. ఈ ప్రపంచంలో మనం మొదట చూసే ముఖం అమ్మది... మనం మొదట వినే స్వరం అమ్మదే... మన తొలి అడుగుకు అండగా నిలిచేది, ప్రతి ఓటమిలో ధైర్యం చెప్పేది, ప్రతి విజయానికి ఆనందంతో కన్నీళ్లు పెట్టేది కూడా అమ్మే. ఇప్పుడు సోషల్ మీడియాలో "మదర్స్ డే" ట్రెండ్‌గా మారింది. ఫోటోలు, స్టేటస్‌లు, వీడియోలతో అమ్మపై ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. అది ఆనందకరమే... కానీ నిజమైన ప్రేమ ఒక్కరోజు పోస్టుల్లో కాదు, జీవితాంతం అమ్మ మనసును అర్థం చేసుకోవడంలో ఉంటుంది. చిన్నప్పుడు మన కోసం నిద్రలేని రాత్రులు గడిపిన అమ్మ... పెద్దయ్యాక మనం ఒక్కసారి "అమ్మ ఎలా ఉన్నావ్?" అని అడిగితే చాలు, ఆమె హృదయం ఆనందంతో నిండిపోతుంది. వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఒంటరిగా కాకుండా, మన ప్రేమతో జీవించాలి. ఖరీదైన గిఫ్టులు కాకపోయినా, కొద్దిసేపు అమ్మతో మాట్లాడటం, ఆమెతో కలిసి భోజనం చేయడం, ఆమె ఆరోగ్యాన్ని చూసుకోవడం... ఇవే నిజమైన మదర్స్ డే కానుకలు. అమ్మ ప్రేమ సముద్రం లాంటిది... ఎంత తీసుకున్నా తరుగదు. ఆమె కోపంలో కూడా ప్రేమే ఉంటుంది. ఆమె మందలింపులో కూడా మన మంచికే ఆలోచన ఉంటుంది. అందుకే "అమ్మ" అనే పదం ఒక భావోద్వేగం... ఒక భరోసా... ఒక జీవితకాల ఆశీర్వాదం. ఎందుకంటే అమ్మ ప్రేమకు హద్దులు లేవు... ఆమె త్యాగాలకు ధర లేదు. అందుకే "మదర్స్ డే ఒక రోజు కాదు... అమ్మను ప్రేమించే ప్రతి రోజు మదర్స్ డేనే" అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

జగిత్యాల, మే 10 (విజన్ ఆంధ్ర)

ఆదివారం కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల మండల కేంద్రం, పూడూరు, అప్పారావుపేట, మల్యాల మండలంలోని మల్యాల మండల కేంద్రం, ముత్యంపేట , గ్రామాలలో ×ఖ్రూ, ౹ాూజూ, ాావీజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధ్యాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.

# కొండగట్టులో పెద్ద హనుమాన్‌జయంతి ఉత్సవాలు

## వైభవంగా ప్రారంభమైన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు



మల్యాల, మే 10 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేలాది మంది భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. హనుమాన్ దీక్షాధారుల జై శ్రీరామ్ నినాదాలతో కొండగట్టు గిరులు మారుమోగాయి. ఉత్సవాల్లో భాగంగా భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుండి పవిత్ర శేష వస్త్రాలను భద్రాచల ఈవో దామోదర్ తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ శేష వస్త్రాలను స్వీకరించి, డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయాత్ర నిర్వహించి, వస్త్రాలను ఆలయ ఈవో అంజన రెడ్డి, స్థానాచార్యులు కపిందర్ స్వామి మరియు అర్చకులకు అందజేశారు. ఉత్సవాల తొలిరోజు యాగశాలలో శాస్త్రోక్తంగా స్వస్తి వాచనము, రక్షాబంధనము, ఋత్విక్ వరణము, అరుణి మథనము, అగ్ని ప్రతిష్ఠ, హవనము వంటి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, సహస్రనామార్చనలు పూర్తి చేసి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు అధికారులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఆలయ ఏఈఓ గుండి హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# లాడ్జిల్లో పోలీసుల విస్తృత తనిఖీలు





**ఐడెంటిటీ కార్డుల పరిశీలనతో కఠిన సూచనలు**
**లాడ్జ్ యాజమాన్యాలకు అతిథుల వివరాలు నమోదు తప్పనిసరి**
**సీసీ కెమెరాలు రికార్డు మరీ ముఖ్యం**
**ఎస్హెచ్ఓ ఇంద్రసేనారెడ్డి**

రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని లాడ్జిలలో ఆదివారం వన్ టౌన్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రతి గది, ప్రతి అతిథి వివరాలను పరిశీలిస్తూ వారి ఐడెంటిటీ కార్డులను ధృవీకరించారు. లాడ్జ్ యాజమాన్యాలకు కఠినమైన సూచనలు జారీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలు సాయంత్రం వరకు కొనసాగాయి. లాడ్జ్ యాజమాన్యాలు అతిథుల వివరాలను రికార్డు చేయడం, పోలీసులకు సమయానుకూలంగా సమాచారం అందించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలకు లాడ్జిలు వేదిక కాకూడదని హెచ్చరించారు. లాడ్జిల్లో భద్రతా చర్యలలో ముఖ్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి. ప్రతి ప్రవేశ ద్వారం, రిసెప్షన్, కారిడార్, పార్కింగ్ ప్రాంతం, మరియు లాబీ వద్ద కెమెరాలు అమర్చాలని పోలీసులు సూచించారు. కెమెరాలు హై రిజల్యూషన్‌లో ఉండి, నిరంతరం పనిచేయాలని, రికార్డింగ్ డేటా కనీసం 30 రోజులు భద్రపరచాలని ఆదేశించారు. అదనంగా, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు, మరియు సెక్యూరిటీ గార్డుల నియామకం తప్పనిసరి అని స్పష్టం చేశారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 11.05. 2026



## లంబాడిపల్లెలో విజయవంతంగా వీరబ్రహ్మేంద్రస్వామి నాటక చరిత్ర ప్రదర్శన

విజన్ ఆంధ్ర :చిగురుమామిడి:

చిగురుమామిడి మండలం లోని లంబాడిపల్లే గ్రామంలో శ్రీపోతులూరి రెండవ రోజు వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనలో భాగంగా గోవిందమ్మ గురుపౌమ కళ్యాణం రామయ్య,రంగయ్యలకు కాలజ్ఞానం బోధించడం సిద్దయ్య ప్రవేశం గురుబ్రహ్మం సమాధి కావడం సిద్దయ్య బ్రహ్మంగారు సమాధి అయ్యిండని ఏడవడం, లంబాడి పల్లె గ్రామ ప్రజలను మంత్ర ముద్దుల చేసింది.ఈ ఆట ప్రారంభం నుండి ఆట ముగించే వరకు లంబాడిపల్లి గ్రామ ప్రజలు ఎవరు తమ ఇళ్లకు వెళ్లకుండా స్థాయిలో నాటక చరిత్రను వీక్షించారు.రెండవ రోజు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మంగ సుధాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి ఆట ప్రారంభించారు.ఈ నాటక చరిత్ర చరిత్ర హనుమల్లా కనకరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసింది.గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి హాజరై కళాకారులను అభినందించి ప్రోత్సహించారు.మూడు రోజుల పాటు కళాకారులు తమ పాత్రల్లో చక్కగా నటించారని సర్పంచ్ తెలిపారు చెప్పారు. వీరబ్రహ్మేంద్రస్వామి నాటక చరిత్ర విజయవంతంగా ముగిసిందని కళాకారులు తెలిపారు.కళాకారులు చందబోయిన పరుశరాములు యాదవ్,మల్లయ్య,ఆది వెంకయ్య,ఎల్లయ్య,నక్క వెంకయ్య,శ్రీరామోజు రాజ్ కుమార్, సోన్నాయిల భారత్,నల్గొండ కిషన్,సదయ్య, కొమురయ్య, సత్తయ్య, రమేష్, మల్లం బాలయ్య,కిష్టయ్య, సంపత్,బ్రహ్మానంద చారి,తదితరులు పాల్గొన్నారు

## కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై బండి సంజయ్ ప్రజలకు

# పూర్తి వివరాలు వెల్లడించాలి

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్..



కరీంనగర్, మే 10 విజన్ ఆంధ్ర

బండి సంజయ్ కొడుకు పై వచ్చిన ఆరోపణల వ్యవహారంలో నిజంగా నైతిక విలువలు, మహిళ గౌరవం, సనాతన ధర్మం పట్ల నిబద్ధత కలిగి ఉంటే వెంటనే తాను లేవనెత్తుతున్న అంశాలను ఆచరించి నిబద్ధతను చాటుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కొన్ని ప్రశ్నలు సంధించారు.. వాటికి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారుఆదివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలిక విషయంలో కుమారుడు వ్యవహరించిన తీరుపై వస్తున్న ఆరోపణల నేపద్యంలో బండి సంజయ్ కేంద్ర మంత్రిగా తన పదవికి వెంటనే రాజీనామా చేస్తున్నానని ప్రకటించాలని సవాల్ విసిరారుతన కుమారుడికి క్లీన్ చిట్ వచ్చి, తన ప్రమేయం లేదని పూర్తిగా ఈరూపణ అయ్యే వరకు మంత్రి పదవికి దూరంగా ఉంటానని దేశ ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. తన కుమారుడిని స్వయంగా పోలీసుల ముందు హాజరు పరచాలనీ, ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా, పక్షపాతం లేకుండా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయండి” అని పోలీసులను కోరాలనీ సూచించారు. తన కుమారుడితో మేజిస్ట్రేట్ ముందు జతీూజ 164 ప్రకారం స్టేట్మెంట్ ఇప్పించాలనీ, ఎందుకంటే గతంలో ఇదే అంశంపై మరో కేసులో బండి సంజయ్ 164 స్టేట్మెంట్ గురించి గొప్పగా మాట్లాడారనీగుర్తు చేశారు. ఇప్పుడు అదే నైతిక ప్రమాణం తన కుటుంబానికి కూడా వర్తింపచేయాలని కోరారు కుమారుడు చేసిన ఘనకార్యంపైఅసలు ఏమి జరిగిందో ప్రజలకు పూర్తిగా వెల్లడించాలని సూచించారు. ప్రజలను చీకట్లో ఉంచే ప్రయత్నాలు ఆపాలనీ,ముఖ్యమంత్రి ని వెంటనే ూౌ ఏర్పాటు చేయమని కోరాలనీ రాజేందర్ రావు డిమాండ్ చేశారు సత్యం ఏదైనా సరే.అది బయటకు రావాలన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి రాజీనామా సమర్పించి,“మహిళల నమ్మకాన్ని నిలబెట్టడానికి, నిష్పక్షపాత దర్యాప్తు పూర్తయ్యే వరకు నేను పదవికి దూరంగా ఉంటాను” అని ప్రకటించాలనీ పేర్కొన్నారు ఇదే నిజమైన ధర్మం.ఇదే మహిళ గౌరవానికి ఇచ్చే విలువ. ఇదే రామరాజ్యం. అంటే ప్రజలు ఆశించే నైతికత అనితెలిపారు. లేకపోతే “దేశం కోసం ధర్మం కోసం” అనే నినాదాలు కేవలం రాజకీయ వేదికల పంచ్ డైలాగులుగానే మిగిలిపోతాయని ప్రశ్నించారు. చట్టం ప్రకారం ఇది అత్యంత తీవ్రమైన విషయం. దీన్ని తేలికగా తీసుకునే అవకాశం లేదన్నారు. ఈ సమయంలో బండి సంజయ్ గారు ప్రజలు మీ నుంచి కోపం, రాజకీయ ప్రతిస్పందన లేదా దూకుడు మాటలు ఆశించడం లేదనిరాజేంద్రరావు పేర్కొన్నారు నిజాయితీ, పారదర్శకత, నైతిక ధైర్యం, బాధ్యతాయుతమైన స్పందనను ఆశిస్తున్నారనీ అన్నారు. రాజకీయాలకు అతీతంగా... మీరు బహిరంగంగా ఉపదేశించే ధర్మాన్ని, న్యాయాన్ని ఆచరణలో చూపించే విధంగావ్యవహరించాలని రాజేందర్ రావు సవాల్ విసిరారు. అదే ప్రజల్లో న్యాయ వ్యవస్థపై, మీరు చెప్పే విలువలపై విశ్వాసాన్ని పెంచుతుందన్నారు

## ప్రధాని మోదీ సభకు రాయికల్ నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



రాయికల్, మే 10 (విజన్ ఆంధ్ర):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన బహిరంగ సభకు మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, ప్యాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సాయిరాజ్, రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీను, మహేష్, కార్యదర్శులు శేఖర్, సబితా, వేణు, దిశ కమిటీ సభ్యుడు భిక్కు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు రాజశేఖర్, శ్రీరామ్, గంగాధర్, నాగుల రమేష్, వేణు, సాయి, రాజలింగం, బలరాం తదితరులు పాల్గొన్నారు.ప్రధాని సభకు రాయికల్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు.

## కొండగట్టుకు పాదయాత్ర చేస్తున్న ఆంజనేయ స్వాములకు ఉచితంగా అన్న ప్రసాదం (బిక్ష) వాటర్ బాటిల్స్




కరీంనగర్, మే 10 విజన్ ఆంధ్ర

అర్బన్ మ్యాన్ మాజీ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలోవివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి కొండగట్టుకు పాదయాత్ర చేస్తున్న ఆంజనేయస్వాము లకు భక్తులకు నా కూతురు మరియు నా మిత్రుల సహకారంతో ఉచితంగా అన్న ప్రసాదం (బిక్ష) వాటర్ బాటిల్స్ అందజేస్తున్నాము అని డి సంపత్ అన్నారు ఏ జిల్లాల నుంచి పాదయాత్ర పరంగా వస్తున్న స్వాములకు మొబైల్ హెల్ప్ లైన్ నెంబర్8187839999-8466828888 ఈ నెంబర్ కి సంప్రదించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మల్లేశం బండారి శ్రవణ్ అభినయ్ రెడ్డి గూడూరి ప్రశాంత్ ముదిగంటి ప్రవీణ్ రెడ్డి కూరపాటి వెంకటేష్ కాసర్ల రాజ్ కిరణ్ వంగ లక్ష్మారెడ్డి శ్రీ రామ్ స్వామి మొదలగు స్వాములు పాల్గొన్నారు

## వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### రేపు కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

### పెద్దూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపిఎం బృందం



సిరిసిల్ల,రాజన్న

సిరిసిల్ల,మే 10,(విజన్ ఆంధ్ర):

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు భారీగా పేరుకు పోయాయని, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి కోతలు పూర్తై 20 రోజులు దాటినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు.మండుతున్న ఎండల్లో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబోస్తూ వడగాల్పుల కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. రైస్ మిల్లులు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం, లారీలు అందుబాటులో లేకపోవడం, హమాలీ కార్మికుల కొరత కారణంగా తూకం ప్రక్రియ ఆలస్యమవుతోందని విమర్శించారు.అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. నాలుగు నెలలు శ్రమించి పండించిన పంటను విక్రయించేందుకు రైతులు మరింత కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హమాలీ కార్మికులను ఏర్పాటు చేయడంతో పాటు వారికి తగిన వేతనాలు అందించాలని, రైస్ మిల్లుల్లో ధాన్యాన్ని వెంటవెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం మే 11న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు సూరం పద్మ, అన్నదాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు




## అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ స్వాధీనం

చందుర్తిరాజన్న సిరిసిల్ల జిల్లా,మే 10,(విజన్ ఆంధ్ర):

చందుర్తి మండల పరిధిలోని తిమ్మాపూర్ నుంచి ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఓ లారీని ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతి పత్రాలు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కూతురు మహేందర్ రెడ్డికి చెందిన లారీ మట్టిని తరలిస్తూ పట్టుబడింది. అనంతరం వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. కేసును తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు

## ప్రధాని నరేంద్ర మోడీ సభకు తరలి వెళ్లిన మండల బిజెపి నాయకులు..



ముత్తారం,మే 10 (విజన్ ఆంధ్ర)

ఆదివారం ముత్తారం మండల బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా 9500 కోట్ల తో పలు అభివృద్ధి, కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా దేశ జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ కి మద్దతుగా మండల నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మారశీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ,కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు.మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిరుదు గట్టయ్య,వార్డ్ మెంబెర్ ఐత రమేష్,బొడ్డు సారయ్య,రత్నం గట్టయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు పునర్జీవం గ్రంథాలయంగా మార్చేందుకు యువత నడుం బిగింపు

మల్యాల, మే 10 (విజన్ ఆంధ్ర):



మల్యాల మండలంలో ని సర్వాపూర్ (కొత్తపల్లి)గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి, నిరుపయోగంగా మారిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని విజ్ఞాన కేంద్రంగా మార్చేందుకు సర్వాపూర్ (కొత్తపల్లి) గ్రామ యువత వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు. పిచ్చి మొక్కలు, దుమ్ము ధూళితో నిండి ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని ఆదివారం యువకులు శ్రమదానం చేసి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ఏళ్లుగా మూతపడి ఉన్న ఈ భవనం పాడైపోతోందని, దీన్ని గ్రంథాలయంగా మార్చడం ద్వారా గ్రామ విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పాత పాఠశాల భవనాన్ని ప్రభుత్వ సహకారంతో లేదా దాతల తోడ్పాటుతో ఒక పూర్తిస్థాయి లైబ్రరీగా తీర్చిదిద్దాలని వారు సంకల్పించారు.ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామ యువకులు గుమ్మడి మధు, లంక సాయి, గుడిసి అంజి, లంక చింటూ, భూత్కూరి సాగర్, గుడిసె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ అర్బన్ మండలం సమీపంలో ఘోర ప్రమాదం

# లారీని ఢీకొన్న కారు.. మండేపల్లి యువకుడు మృతి





**వెంటనే రోడ్డు వెడల్పు చేసి ప్రజల ప్రాణాలను రక్షించండి..**

**సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాము ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

వేములవాడ మే 10 (విజన్ ఆంధ్ర )

వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి వద్ద ఆదివారం పెను విషాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన కారు ఎదురుగా వెళ్తున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొనడంతో జరిగిన భీభత్సమైన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. ?అతివేగంగా ప్రయాణిస్తున్న కారు నియంత్రణ కోల్పోయి లారీని ఢీకొనడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాద ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయి లారీ కిందికి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.?ప్రమాదం జరిగిన సమయంలో వచ్చిన భారీ శబ్దానికి ఆరేపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ?ఆరేపల్లి – సంకపల్లి గ్రామాల మధ్య ఉన్న ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాము ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, ప్రమాదాల నివారణకు వెంటనే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు

## ముత్యంపేటలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల, మే 10 (విజన్ ఆంధ్ర, ):

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల నూతన గృహప్రవేశ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన లబ్ధిదారులు మల్యాల మమత-వినోద్ దంపతులు నిర్మించుకున్న నూతన గృహాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి సాంప్రదాయ బద్ధంగా ఇంటి లోపలికి ప్రవేశించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. ముత్యంపేటలో ఇలాంటి శుభకార్యాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం ఆది రెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి,ముత్యం శంకర్ గౌడ్,వార్డు సభ్యులు పంజాల రమేష్, ఎనగందుల మహేష్, బాలే శ్రీనివాస్ పూదూరి గంగ స్వామి, మర్రి రాజేశం, తాళ్ల హరినాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ సభకు భారీగా తరలిన వేములవాడ బీజేపీ శ్రేణులు

వేములవాడ,రాజన్న సిరిసిల్ల,మే10,(విజన్ ఆంధ్ర):



వేములవాడ పట్టణం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరయ్యేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రగతికి కూడా ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని అన్నారు. వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు ప్రధాని హైదరాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు హాజరవుతున్నారని తెలిపారు. సభ విజయవంతం కావడానికి వేములవాడ నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, పిన్నింటి హనుమంతులు, వాస మల్లేశం, బిల్ల కృష్ణ, రేగుల శ్రీకాంత్, మామిండ లక్ష్మీరాజం, మహంకాళి శ్రీనివాస్, మనోజ్, యశ్వంత్, మెరుగు లక్ష్మణ్, బాలశేఖర్, మల్లెపు లక్ష్మణ్‌తో పాటు పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీమంత్రి రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలు

విజన్ ఆంధ్ర, మల్లాపూర్



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు ఆరవ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు అనేక కార్య క్రమాలను చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల నాయకులు తేలు నరేష్, నల్ల బాపురెడ్డి, బొల్లం రఘు, పెంట శ్రీనివాస్, రోడ్ల రాజారెడ్డి, సరికల మహిపాల్ తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే పై విమర్శలు మాని మక్కల కొనుగోలు చేయండి

**-కృష్ణారావు పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు**



విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 10: స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పై విమర్శలు మానుకొని మక్కల కొనుగోలు వేగ వంతమయ్యే విధంగా చూడాలని మల్లాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే రైతులతో మాట్లాడగా, దీనికి జువ్వాడి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేను రైతులను రెచ్చగొడుతున్నారని అనడం శోచనీయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గత పది సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని విమర్శించే స్థాయి కృష్ణారావుకు లేదని అన్నారు. కృష్ణారావుకు చిత్తశుద్ధి ఉంటే అధికార పార్టీకి చెందిన నాయకుడిగా, రైతుల సమస్యలను పరిష్కరించి పది రోజులలో కొనుగోలు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఎమ్మెల్యే పై విమర్శలు మాని రైతులకు న్యాయం జరిగే విధంగా కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నరసయ్య, మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్,నాయకులు దేవ మల్లయ్య,ఏనుగు రాంరెడ్డి, తిట్ల రాజేశ్,గణవేణి మల్లేష్ యాదవ్, బైరి రవికుమార్ యాదవ్, దనరేకుల సంతోష్, యిర్రి జైపాల్, మేకల సతీష్,డబ్బా రమేష్, మొరపు గంగరాజం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బండి కమలాకర్ లతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు,రైతుల పాల్గొన్నారు.

## పర్యావరణ స్పృహతో ప్రధానికి లక్ష విత్తనాల స్వాగతం

**చిన్నారి ప్రకృతి బ్లెస్సి వినూత్న ఆలోచనకు ప్రశంసల వెల్లువ**



సుద్దాల,కోనరావుపేట, మే 10(విజన్ ఆంధ్ర):
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ చిన్నారి తన వినూత్న ఆలోచనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు చిన్నారి ప్రకృతి బ్లెస్సి చెట్ల కింద రాలిన వివిధ రకాల విత్తనాలను ఎంతో ఓపికతో సేకరించి లక్ష విత్తనాలతో “ఔవశ్రీఌశీఏవ్‌శీ ఎవశ్రీఖఅస్త్రుఖ ఎశీఅ'ఏశ్రీవ ూతీఱఎవ వీఱఅఱర్‌వతీ చ్ఖితీవఅంతీఖ వీశీఎఱ జీఱ 2026” అనే సందేశాన్ని అద్భుతంగా రూపొందించింది.పర్యావరణ పరిరక్షణపై ఉన్న మక్కువతో ప్రకృతి నుంచి లభించిన విత్తనాలనే ఉపయోగించి దేశ ప్రధానికి స్వాగతం పలకడం అందరినీ ఆకట్టుకుంటోంది. చిన్న వయసులోనే పర్యావరణంపై అవగాహన, సృజనాత్మకతను చాటుతూ రూపొందించిన ఈ కళాఖండం ప్రశంసలు అందుకుంటోంది.ప్రకృతి బ్లెస్సి ప్రతిభపై రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలతో పాటు పర్యావరణ వేత్తలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని పర్యటన వేళ పర్యావరణ హిత సందేశంతో రూపొందించిన ఈ స్వాగతం సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారుతోంది

## రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**క్షతగాత్రుడిని స్వయంగా ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్న విప్**
**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**



వేములవాడ,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 10, (విజన్ ఆంధ్ర):
వేములవాడ పట్టణ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు.వేములవాడ రూరల్ మండల పర్యటన ముగించుకుని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.భగవంతరావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళు తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు.అటుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకుని ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలోనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు.బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ అవసరమైన సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రమాద సమయంలో విప్ ఆది శ్రీనివాస్ చూపిన చొరవ, మానవత్వంపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు

## వేములవాడ అభివృద్ధే లక్ష్యం.. గంగపుత్రులకు అండగా ఉంటాం



**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో**
**మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం**

వేములవాడ,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 10, (విజన్ ఆంధ్రా)
వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లను ఆదివారం గంగపుత్రుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని గంగపుత్ర సంఘ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు శాలువాతో సత్కారం చేసి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా గంగపుత్రులు తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో చేపల విక్రయాలకు సరైన వసతులు లేవని, ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ అభివృద్ధికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.గంగపుత్రుల సమస్యలపై స్పందిస్తూ ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంగమ్మ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. గంగపుత్రులకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, సిరిగిరి సంగీత శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యుడు పీర్ మహమ్మద్ పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కూర పరిశయ్య, గౌరవ అధ్యక్షుడు పంపరి దేవయ్య, సభ్యులు కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, దివిటి గణేష్, కూర జంపయ్యతో పాటు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

## ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలకు చెక్

**నూతన డీటీఆర్ ప్రారంభం**



ముత్తారం,మే 10(విజన్ ఆంధ్ర)
ముత్తారం మండలం కేశనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ డీటీఆర్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చొప్పరి సదానందం ఆదివారం ఘనంగా ప్రారంభించారు.కాలనీలో చాలా కాలంగా కొనసాగుతున్న లో-వోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా చొప్పరి సదానందం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,వార్డు సభ్యులు గుట్ల ఓంకార్, గుట్ల శంకర్, పెరుక సమ్మక్క ఎల్లయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పాశం మొగిలి, మైనారిటీ అధ్యక్షుడు కాశీమ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రి శ్రీధర్ బాబు,చొప్పరి సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రధాని మోడీ సభకు కదిలిన కాషాయ దళం.

**రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకులు..**

వేములవాడ మే 10 ( విజన్ ఆంధ్ర )
ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రధాని వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేస్తున్న నేపథ్యంలో, ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి సాక్షిగా నిలిచేందుకు వేములవాడ నుంచి భారీగా శ్రేణులు బయలుదేరారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే వేల కోట్ల నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని సభకు కార్యకర్తలు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా తరలిరావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, పార్టీ నాయకులు పిన్నింటి హనుమన్లు, వాస మల్లేశం, బిల్ల కృష్ణారి, రేగుల శ్రీకాంత్, మామిండ లక్ష్మీరాజ్యం, మహంకాళి శ్రీనివాస్, గుడిసె మనోజ్, యశ్వంత్, మెరుగు లక్ష్మణ్, బాల శేఖర్, మల్లెపు లక్ష్మణ్ తో పాటు పట్టణ కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాహనాల్లో తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు మోడీ నాయకత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ బయలుదేరి వెళ్లారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 11.05. 2026





## 10వ తరగతి టాపర్స్‌కు ఘన సన్మానం

వేములవాడ ఆర్ సి మే 10 (విజన్ ఆంధ్ర)

వెంకట్రావుపేట గ్రామంలో గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి ప్రతిభను కొనసాగిస్తూ ఉన్నత చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షులు ఇడుగునూరి హరీష్, జనరల్ సెక్రటరీ సుంకపాక నాగరాజు, కార్యవర్గ సభ్యులు జక్కా గంగారెడ్డి, తిరుకోవెల శరత్ బాబు, బింగి నవీన్, అడ్లగట్ల రవీందర్. సభ్యులు కె. వెంకటేష్, ఎస్. రమేష్, టి. నవీన్, బి. రాకేష్ ప్రణయ్, వెంకటేష్, సలీం, మధు, మనోజ్ గంగరాజం తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్



మల్యాల, మే 10 (విజన్ ఆంధ్ర):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయన పేరున గోత్రనామాలు చదివి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పర్యవేక్షకుడు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఆర్డీఓను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రెవెన్యూ పరిశీలకుడు (ఆర్.ఐ) తిరుపతి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## పి.వి.రావు సేవలు చిరస్మరణీయం

**సేవా మార్గంలో పి.వి.రావు ఆదర్శం**

**ఐక్యతకు ప్రతీకగా అన్నదాన వేడుక**



రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పి.వి.రావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. స్కావేంజర్స్, జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొండ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సేవా భావానికి ప్రతీకగా నిలిచింది. జయంతి సందర్భంగా సుమారు 150 మందికి అన్నదానం ఏర్పాటు చేసి నిర్వాహకులు మానవత్వాన్ని చాటిచెప్పారు. మాల సంఘం నాయకులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు కొండ కుమార్ మాట్లాడుతూ, పి.వి.రావు జీవితాంతం పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే కృషి చేశారు. ఆయన చేసిన సామాజిక సేవలు ఈ తరానికి స్ఫూర్తిదాయకం. ప్రజల మధ్య ఐక్యత, సేవా భావం పెంపొందించాలనే ఆయన ఆశయంతోనే ఈ జయంతి వేడుకలను నిర్వహించాం. సమాజం కోసం జీవించిన మహానుభావుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని కొండ కుమార్ తెలిపారు. పి.వి.రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుమ్మడి కుమారస్వామి, సంఘాల పద్మారావు, పులి మోహన్, జక్కుల నారాయణ, దేవి లక్ష్మి నరసన్న, ఎరుకల నాగరాజు, మద్దెల శ్రీనివాస్, ఎరుకల లింగమూర్తి, తీగుట్ల మల్లయ్య, దేవకర్ణ, నల్లి త్రివేణి, కారెంగుల శ్రీశైల, దాసరి శేఖర్, పసుల శ్రీకాంత్, బడుగు రోహిత్, పాత అశోక్ తదితరులు పాల్గొన్నారు

## గోవా ట్రిప్‌కు ఏసీ బస్సు సౌకర్యం

**నాలుగు రోజులు గోవా ప్రత్యేక యాత్ర**

**ఒక్కొక్కరికి రూ.6500 ఛార్జీ**

**గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ యం.నాగభూషణం**



రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గోదావరిఖని డిపో ఆధ్వర్యంలో గోవాకు ప్రత్యేక రాజధాని ఏసీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ యం. నాగభూషణం తెలిపారు. వేసవి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక బస్సును మే 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. గోదావరిఖని నుంచి గోవాకు నాలుగు రోజులు మూడు రాత్రుల ప్రత్యేక టూర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మే 17 ఉదయం 10 గంటలకు బయలుదేరే ఈ బస్సు మే 23న తిరిగి గోదావరిఖనికి చేరుకుంటుందని తెలిపారు. ఈ టూర్‌లో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణంతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో ప్రయాణికుడికి చార్జీ రూ.6500గా నిర్ణయించినట్లు వివరించారు. గోవా సందర్శనకు ఆసక్తి ఉన్న వారు ముందస్తుగా తమ సీట్లను బుక్ చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 7013504982, 7382847596 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు సేవలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు



## మదర్స్ డే సందర్భంగా అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ఆర్థిక సహాయం

విజన్ ఆంధ్ర -- ముస్తాబాద్

మదర్స్ డే సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌ను సామాజిక కార్యకర్తలు నల్ల బాబు మరియు చింతోజు బాలయ్య సందర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నార్తులకు ఆకలి తీర్చడం ఎంతో గొప్ప సేవ అని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని పేర్కొన్నారు. కుర్ర సావిత్రి లాంటి మానవత్వం కలిగిన వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే మానవత్వం గల ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

## మోదీ సభకు కాషాయ దండు



**సోమారపు లావణ్య**

రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు రామగుండం ప్రాంత బీజేపీ నాయకులు భారీ ఉత్సాహంతో తరలివెళ్లారు. రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం పార్టీ కార్యకర్తలు, నాయకులు నినాదాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్, బల్మూరి వనిత, కాశిపేట శివాజీ మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యమని వారు తెలిపారు. తెలంగాణలో కూడా బీజేపీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందని అన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికీ చేరుతున్నాయని తెలిపారు. యువత, మహిళలు, రైతుల అభ్యున్నతికి కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని అన్నారు. రైల్వే స్టేషన్ వద్ద కార్యకర్తల్లో కనిపించిన ఉత్సాహం పార్టీ బలాన్ని చాటుతోందని అన్నారు. మోదీ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశను చూపించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 11.05. 2026



## ఘనంగా తెలంగాణ జన సమితి ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

మే 10 ఇబ్రహీంపట్నం ( విజన్ ఆంధ్ర )

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ జన సమితి (టజీూ) పార్టీ 4వ ప్లీనరీ సమావేశాలను పురస్కరించుకొని ప్లీనరీ పోస్టర్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ, తన 4వ ప్లీనరీ సమావేశాలను హైదరాబాద్‌లోని జలవిహార్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న రైతు, నిరుద్యోగ, సామాజిక సమస్యలపై పార్టీ భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యలపై పార్టీ గళాన్ని మరింత బలోపేతం చేయడం ఈ ప్లీనరీ ప్రధాన లక్ష్యమని వివరించారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్లీనరీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంతి రమేష్, మండల కార్యదర్శి కలాల ప్రవీణ్, ఎండి సలీం, గోవర్ధన్, లాడే రాజు, నాస్పెల్లి వినయ్, శ్యామ్, శివ, రాకేష్ తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్లీనరీ విజయవంతానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు

## మానకొండూరు ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య..

**రైతుల సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే సూచన..**



కరీంనగర్, మే 10 (విజన్ ఆంధ్ర )

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఆకుల నరసయ్య ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందించి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. రైతుల సంక్షేమానికి నిరంతరం పాటుపడాలని నరసయ్యకు ఎమ్మెల్యే సూచించారు. రైతులకు ఇబ్బంది రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ మార్కెట్ యార్డ్ పరిధిలో రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు పంట ఉత్పత్తులను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ ఉండగా నిలవాలని సూచించారు.అదేవిధంగా ఆకులు నరసయ్య కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారందరికీ శాలువాలు కప్పి సత్కరించారు. చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా నరసయ్యకు వారు అభినందనలు తెలిపారు.

# బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

## పొలాస నరేందర్ డిమాండ్

**ప్రమోషన్లు లేని రిజర్వేషన్లు**
**సామాజిక అన్యాయం: బీసీ సాధికారిత సంఘం..**



వేములవాడ మే 10 (విజన్ ఆంధ్ర )

రాజ్యాంగం ప్రవచించిన సామాజిక సమానత్వం సిద్ధించాలంటే బీసీలకు ఉద్యోగ ప్రమోషన్లలో జనాభా దామాషాన రిజర్వేషన్లు కల్పించడం తప్పనిసరని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ స్పష్టం చేశారు. బీసీలను కేవలం ఉద్యోగాలకే పరిమితం చేసి, ప్రమోషన్లలో విస్మరించడం అతిపెద్ద సామాజిక అన్యాయమని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల లక్ష్యం కేవలం ఉపాధి కల్పన మాత్రమే కాదని, అధికారంలో భాగస్వామ్యం కల్పించడం కూడానని నరేందర్ పేర్కొన్నారు. ప్రమోషన్లు లేని రిజర్వేషన్లకు అర్థం లేదని, ప్రమోషన్ల ద్వారానే హోదా, గౌరవం, నిర్ణయాధికారం లభిస్తాయని, అప్పుడే బీసీలు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రమోషన్లు రాకపోవడం వల్ల లక్షలాది మంది బీసీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది వారి ఎదుగుదలకు ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న ఆర్టికల్ 16(4ూ) ప్రకారం బీసీలకు కూడా ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి, ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. 1993లో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, నేటికీ 27 శాతం రిజర్వేషన్లు, ప్రమోషన్లు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం శోచనీయమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి వివక్షకు తావు లేకుండా బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని వర్గాలు మొదటి నుండి బీసీల ప్రమోషన్లను అడ్డుకుంటున్నాయని, ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే బీసీ ఉద్యోగ సంఘాలు ఐక్యమవ్వాలని నరేందర్ సూచించారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడంతో పాటు, అవసరమైతే కోర్టుల ద్వారా న్యాయ పోరాటాలు చేయాలని, అప్పుడే రాజ్యాంగ సవరణ దిశగా ప్రభుత్వాలు అడుగులు వేస్తాయని ఆయన స్పష్టం చేశారు. బీసీల అభివృద్ధి కేవలం ఆర్థికంగానే కాకుండా, పాలనాపరమైన ఉన్నత స్థానాల్లో వారి ఉనికి ఉన్నప్పుడే సాధ్యమవుతుందని పొలాస నరేందర్ ఉద్ఘాటించారు.

# రైల్వే స్టేషనులో రెప రేపలాడిన కాషాయ జెండాలు



**జై మోదీ నినాదాల హోరు, ట్రైన్‌లో పాటల హుషారు**
**మోదీ సభ తెలంగాణకు దిశానిర్దేశం**
**హైదరాబాద్ సభలో చరిత్ర రాస్తాము**
**కందుల సంధ్యారాణి**

రామగుండం ప్రతినిధి: మే 10 (విజన్ ఆంధ్ర)

ఆదివారం ఉదయం రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాలు కాషాయ జెండాల రెపరెపలు, జై మోదీ నినాదాలతో మార్మోగిపోయాయి. రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మీనరసయ్య, నరసయ్య, గుండబోయిన భూమయ్య సహా వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రధాని మోదీ సభకు ఉత్సాహంగా తరలివెళ్లారు. ట్రైన్‌లో సైతం పాటలు, నినాదాల హుషారు కొనసాగింది. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, మోదీ సభ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సభలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. మోదీ నాయకత్వం దేశానికి ఆశాకిరణమని, ఆయన నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి మేలు చేస్తాయని ఆమె స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ వాతావరణం పండుగను తలపించగా, ప్రతి ఒక్కరి ముఖంలో ఆశ, అడుగులో ఉత్సాహం కనిపించిందని తెలిపారు. ఈ తరలింపు రాజకీయ ప్రయాణం కాదని, ఆధ్యాత్మిక యాత్రలా సాగిందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సభలో చరిత్ర రాయబోతున్నామని, బిజెపి శక్తి తెలంగాణలో పెరుగుతోందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఊరగొండ అపర్ణ, కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, వీరబోయిన శ్రీనివాస్, జక్కుల పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

